**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్**

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**



**వశిష్ఠ పోటీ పరీక్షల శిక్షణా పథకం**

**Vasishta Scheme for Coaching for Competitive Exams (VS-CCE)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (ABC)2016-17 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం"వశిష్ఠ పోటీ పరీక్షల శిక్షణ పథకం"(VS-CCE)ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలకోసం జరిగే పోటీపరీక్షలకు హాజరవుతున్న ఎంపిక చేసిన దరఖాస్తుదారులకు నిర్ణీత ప్రక్రియ ననుసరించి శిక్షణ రుసుము మరియు వసతి, భోజన ఖర్చులను సంస్థ భరిస్తుంది.

**ఆశయం**

బ్యాంకింగు, రైల్వేలు, రాష్ట్ర లేక కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్లు, స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ వగైరా రంగాలలో ప్రభుత్వోద్యోగులు అవడానికి కృషిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- విద్యార్థి, అతని/ ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారైవుండి, తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్లో నివసిస్తూవుండాలి.
- తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షిక ఆదాయం రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు మాత్రమే) మించరాదు.
- సదరు పరీక్షకు అర్హత కలిగి వుండాలి.
- 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఇదే ప్రయోజనం కోసం మరియేఇతర ప్రభుత్వ పథకం క్రిందగాని అతడు / ఆమె ఎలాంటి సొమ్ము తీసుకునివుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- 2016 మే 16 నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయి.
- అర్హులైన విద్యార్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో మాత్రమే పూరించి సమర్పించాలి.(www.andhrabrahmin.ap.gov.in) (ఏదైనా ఇబ్బంది వుంటేటోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు)
- మరి యే ఇతర పద్ధతిలోగాని (ఫిజికల్ కాపీ, ఇ-మెయిల్ వగైరా) పంపించిన దరఖాస్తులు ఎంతమాత్రం పరిశీలించబడవు.
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్వీయ ధృవీకృత(self-attested) స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdfలో) అప్ లోడ్ చేయాలి :
    - దరఖాస్తుదారు మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డులు

- అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల, ఆదాయ మరియు నివాస ధృవీకరణ పత్రం
  - ఎస్. ఎస్. సి. సర్టిఫికేట్ కాపీ
  - గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ కాపీ
  - ఆంధ్రాబ్యాంకు లోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం కాపీ (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి)
  - పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
- అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లు సక్రమంగా లేకున్నా, స్పష్టత, దృగ్గోచరత లోపించినా అలాంటి దరఖాస్తుపై తదుపరి పరిశీలనాది ప్రక్రియ వుండదు.
- రిజిస్ట్రేషన్ చేసుకున్న మీదట దరఖాస్తుదారులు తాము పూరించిన దరఖాస్తుతో పాటు అప్ లోడ్ చేసిన డాక్యుమెంట్లలో స్పష్టత, దృగ్గోచరత ఎలా వున్నదీసరిచూసుకుని అవసరమైతే తక్షణమే మళ్ళీ అప్ లోడ్ చేయాలి.

**ఎంపిక విధానం**

- దరఖాస్తులు కేంద్రస్థాయిలో పరిశీలించబడతాయి.
- ABC సంస్థ జాగ్రత్తగా మదింపు చేసిన మీదట కొన్ని శిక్షణా సంస్థలను జాబితాలో నమోదు చేసివుంది. అయినప్పటికీ దరఖాస్తుదారుడు ఎంచుకున్న ఇన్ స్టిట్యూషన్లను రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ మదింపు చేసి జాబితాలో నమోదు చేస్తుంది.
- చేరిన ఇన్ స్టిట్యూషన్, జాబితాలో నమోదయి వుంటేనే కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయం లభిస్తుంది. విద్యార్థి ఇప్పుడు వేరే ఏదైనా ఇన్ స్టిట్యూషన్ లో చేరితే జరిగే నష్టానికి అతనే బాధ్యుడు అవుతాడు.
- శిక్షణ కాలవ్యవధి కనీసం 30 రోజులు, గరిష్ఠంగా 3 నెలలు వుండాలి. సివిల్ సర్వీసుల శిక్షణ అయితే 7 నుంచి 9 నెలలు వుంటుంది.
- దరఖాస్తుల పరిశీలన, వడబోత, అవసరమున్న చోట వ్యక్తిగతంగా ముఖాముఖి జరపటం, అంతిమంగా ఎంపికను రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ క్రింద తెల్పిన వర్గీకరణ ప్రాధాన్యతా క్రమాన్ని అనుసరించి చేస్తుంది:
  - అనాథ
  - ఒంటరి తల్లి
  - శారీరక వైకల్యం
  - బాలికా విద్యార్థిని
  - ఆర్థికంగా నిరుపేద
- దిగువ వివరించిన విధంగా ఆర్థిక సహాయం అందచేయబడుతుంది:
  - సందర్భానుసారంగా, ఎంపిక చేసిన ఇన్ స్టిట్యూట్ కు / విద్యార్థికి శిక్షణా రుసుము చెల్లించబడుతుంది.
  - స్వస్థలానికి దూరంగా వెళ్ళిన విద్యార్థులకు శిక్షణా కాలంలో వసతి, భోజన ఖర్చులకు గాను రోజుకు రూ.200/- (రెండు వందల రూపాయలు మాత్రమే) చొప్పున మొత్తం శిక్షణాకాల వ్యవధికి, వారి శిక్షణా కార్యక్రమం ముగింపు సమయంలో, హాజరు వివరాలు అందిన మీదట ఎంపిక చేసిన అభ్యర్థులకు వారి ఆంధ్రాబ్యాంకు పొదుపు ఖాతాలకు ఆన్ లైన్ లో బదిలీ ద్వారా క్రెడిట్ చేయబడుతుంది.
- అర్హతలో / ఎంపిక ప్రక్రియలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వటమైంది. వారి నిర్ణయమే అంతిమం.